

రాజనగర్ తాండలో కార్యకర్తల సమావేశం

6 లో



ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

బుధవారం, 15.04. 2026

అంబేద్కర్ ఆశయాలు

## స్ఫూర్తిదాయకం

- విద్యతోనే సామాజిక మార్పు
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

8 లో



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో)



## మినరల్ వాటర్ ప్లాంట్ మాఫియా

- క్యాన్ నిండా నీరు.. ఒళ్లంతా రోగం
- మోకాళ్ల నొప్పుల 'ముప్పు'.. ఆసుపత్రుల బాటలో జనం
- శుద్ధి పేరిట అమ్ముతున్నది నీళ్లా? లేక రోగాలా?
- నాణ్యతకు తిలోదకాలు.. లాభాలకే ప్రాధాన్యాలు
- లైసెన్స్ లేని లూటీ...అపరిశుభ్రత మరిచిన పాట

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)




7 లో



అత్యాధునిక శస్త్ర చికిత్సతో

## యువతి ప్రాణాలు కాపాడిన

యశోద హాస్పిటల్స్ వైద్యులు

8 లో

## యువత కోసం విద్యా కానుక

- త్వరలోనే 'అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్' ఏర్పాటు
- సమానత్వానికి బాటలు వేసిన మహనీయుడు అంబేద్కర్
- వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇళ్లు, పేదల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
- మంత్రి శ్రీధర్ బాబు

6 లో



## ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం

**మేడిపల్లి / భీమారం, ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర )**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మేడిపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగిత్యాల లయన్స్ క్లబ్ సౌజన్యతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి వివిధ

**మొదటిపేజీ తరువాయి**

## ఉమ్మడి మేడిపల్లి ప్రెస్ క్లబ్, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర శిబిరం

గ్రామాల 100 మంది పాల్గొన్నారు. వీరికి రేకుర్తి కంటి ఆసుపత్రి టెక్నీషియన్ ప్రభాకర్ పరీక్షించి, 50 మందికి కంటి శుక్లాలు ఉన్నట్లు గుర్తించి, ఉచిత కంటి శాస్త్ర చికిత్స కొరకై రేకుర్తి కంటి దవాఖానకు పంపించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఎదులాపురం దయాకర్, ప్రధాన కార్యదర్శి ధూమల ప్రేమ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు ఆంజనేయులు, ప్రవీణ్ రావ్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ రహీం, కోశాధికారి అశోక్, గౌరవ ప్రెసిడెంట్ లక్ష్మీపతి, కార్యవర్గ సభ్యులు రఫీ, వజ్రలింగం, గంగనర్సయ్య, రమేష్, అనిల్ కుమార్, చిరంజీవి, ప్రకాష్, వేణు, సాయి కుమార్, లయన్స్ క్లబ్ జగిత్యాల ప్రెసిడెంట్ వడ్లగడ్డ శంకర్, ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్, కోశాధికారి శ్రీహరి, ఎం సి డి సి వినోద్ కుమార్, మల్లేశం, దేవదాస్, కుందారపు జలంధర్, మేన్నేని కిరణ్ రావు, మహేష్, గణేష్, అభిలాష్, శ్రీనివాస్, లయన్స్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ చౌరస్తాలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు...

**రాయికల్, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):**

రాయికల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెరుగుతున్న రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ సుధీర్ రావ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారుదారులు సీట్‌బెల్ట్ ఉపయోగించడం, అతి వేగాన్ని నియంత్రించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. "రోడ్డు భద్రత మనందరి బాధ్యత" అనే నినాదంతో ప్రజల్లో మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. రహదారి నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యానికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం పాల్గొన్న వారితో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్, మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, ఆర్ఐ దేవదాస్ పద్మయ్య, అంబేద్కర్ సంఘం నాయకులు గుజ్జం రత్నాకర్, మారంపల్లి సాయికుమార్, పుర్రె శ్రీనివాస్, లింగంపల్లి రాజేష్, బాపురపు నర్సయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు అల్లె పురుషోత్తం, కలమడుగు రమేష్, అజ్జు, కౌన్సిలర్ కల్లెడ ధర్మపురి, భూక్యా రాకేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## అంబేద్కర్ సేవలు ఎనలేనివి

**విజన్ ఆంధ్ర ముస్తాబాద్**

దేశానికి డా.బి.ఆర్ అంబేద్కర్ చేసిన సేవలు ఎనలేనివనీ రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల ప్రజా ప్రతినిధులు కొనియాడారు భారతరత్న డా.బి ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు వారు మాట్లాడుతూ.డా.బి ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే పేరొందిన గొప్ప న్యాయవాది మానవతావాది అని,లండన్



## ఎర్రవల్లి నిర్వాసితులకు న్యాయం చేయాలి

**-డిండి ఎత్తిపోతల పథకంతో జిల్లాకు తీవ్ర అన్యాయం**

**-జేపీసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, పాలమూరు అధ్యయన వేదిన కన్వీనర్ రాఘవాచారి**

**చారకొండ, ఏప్రిల్ 11(విజన్ ఆంధ్ర)**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి బీడు భూములకు సాగు నీరు అందించాలని, డిండి ఎత్తిపోతల పథకంతో ఉమ్మడి పాలమూరు జిల్లాకు తీవ్రంగా నష్టం జరుగుతుందని వెంటనే రద్దు చేయాలని జేఏసీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి అన్నారు. నార్లాపూర్-డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా గోకారం వద్ద నిర్మించనున్న రిజర్వాయర్ లో ముంపుకు గురవుతున్న ఎర్రవల్లి, ఎర్రవల్లితండా నిర్వాసితులు చేపట్టిన దీక్షలను శనివారం జేఏసీ, పాలమూరు అధ్యయన వేదిక బృందం సందర్శించి, మద్దతు తెలిపారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంతో మన ప్రాంతాన్ని పూర్తిగా నిర్వాసితులు చేసి నల్లగొండ జిల్లాకు నీరు తరలించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. ఈప్రాంతానికి ఏలాంటి ఉపయోగం లేని రిజర్వాయర్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కల్వకుర్తి, నెట్టంపాడు, భీమా ఫేస్1,2, కోయిల్ సాగర్ తదితర రిజర్వాయర్లు పెండింగ్ పనులు పూర్తి చేసి ఈప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని అన్నారు. ఈజిల్లా నుండి ప్రాతినిత్యం వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లాకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎర్రవల్లి, ఎర్రవల్లితండాలు ముంపుకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని దీక్షలు చేస్తున్న ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. నిర్వాసితులకు న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## పోతుగల్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**విజన్ ఆంధ్ర, ముస్తాబాద్**



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి వేడుకలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గ్రామంలో డీజే చప్పులతో భారీ ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహం వద్దకు ఊరేగింపుగా చేరుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మెరుగు కిరణ్ కుమార్ మాట్లాడుతూ, "డాక్టర్ అంబేద్కర్ గారు విద్య ద్వారానే జీవితాన్ని మార్చుకోవచ్చని ప్రపంచానికి చూపించారు. నేటి యువత కూడా అదే మార్గంలో ముందుకు సాగాలి.ముఖ్యంగా సెంట్రల్ యూనివర్సిటీలలో చదివే అవకాశాలను వినియోగించుకోవాలి. ఢిల్లీ యూనివర్సిటీ, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, బెనారస్ హిందూ యూనివర్సిటీ వంటి ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఉన్నత విద్యను అభ్యసించి తమ భవిష్యత్తును నిర్మించుకోవాలి" అని సూచించారు.అలాగే యువతకు అవగాహన కల్పిస్తూ, "ప్రస్తుతం ఆన్లైన్ ద్వారా కూడా అనేక కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కాన్ అకాడమీ వంటి ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా ఉచితంగా పాఠాలు నేర్చుకునే అవకాశం ఉంది.రోజుకు ఒక క్లాస్ అయినా నేర్చుకోవాలని అలవాటు చేసుకుంటే మంచి జ్ఞానం సంపాదించవచ్చు. యువత టెక్నాలజీని సద్వినియోగం చేసుకుని తమ లక్ష్యాలను చేరుకోవాలి" అని తెలిపారు.అంబేద్కర్ గారి జీవితంలో విద్యకు ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, "చదువు, క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం ద్వారా మాత్రమే సమానత్వం సాధ్యమవుతుంది. యువత అంబేద్కర్ ఆశయాలను అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో సంఘం పెద్దమనిషి జంగ దాసు, గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ, ఉపసర్పంచ్ కోల కృష్ణ, వార్డు సభ్యులు, సంఘం వైస్ ప్రెసిడెంట్ చంగల్ బాల్ రాజు, టీచర్ జంగిటి ఆనందం తదితరులు పాల్గొన్నారు. అలాగే సంఘ సభ్యులు, మహిళా సభ్యులు, యువకులు, పిల్లలు భారీ సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేశారు.కార్యక్రమం అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో సభ్యులు పాల్గొని భోజనాలు చేశారు. ఈ జయంతి వేడుకలు పోతుగల్ గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగి, అంబేద్కర్ ఆశయాలను గుర్తుచేసేలా నిలిచాయి



## ఆరైవ్ - అలైవ్ పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్(విజన్ ఆంధ్ర బ్యూరో)**

ఏప్రిల్ 14..అంతకుముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఆరైవ్ అలైవ్ కార్యక్రమ పోస్టర్ అబ సిపి గౌస్ ఆలం.. కలెక్టర్ చిత్ర మిశ్రా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఉన్నత అధికారులతో కలిసి వేదికపై ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జిల్లాలో 96 గ్రామాల్లో రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేసినట్లు వివరించారు. నిర్లక్ష్యంతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని.. రక్షణాత్మక డ్రైవింగ్ పై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. తలకు తగిలిన గాయాలతోనే ఎక్కువ మంది చనిపోతున్నారని.. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుల ప్రాణాలు కాపాడిన వారికి పీఎం రహవీర్ సింగ్ పథకం కింద అందించే బహుమతి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు


## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి కి సన్మానం



**చారకొండ,ఏప్రిల్ 14(విజన్ఆంధ్ర)**

ఇటీవల నూతనంగా చారకొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీముడునాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా జమ్మికింది బాల్ రాంగౌడ్ లు ఎన్నికైన సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారికి శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జేసీబీ వెంకటయ్యగౌడ్,మండల వర్కింగ్ ప్రసిడెంట్ పానుగంటి అంజయ్య, మండల యూత్ ప్రసిడెంట్ గణేష్ గౌడ్, మండల యూత్ వైఎస్ ప్రసిడెంట్ గోపినాయక్, నాయకలు కుకుడాల శ్రీని వాసులు, హరినాయక్,హన్మంత్ తదితరులు పాల్గొ న్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



**చారకొండ,ఏప్రిల్14(విజన్ ఆంధ్ర)**

ప్రపంచ మేధావి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం బీసీ ఎస్సీఎస్టీ జేఏసీ మండల కన్వీనర్ చారకొండ చంద్రశేఖర్ మహారాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి పంచిపెట్టారు. సందర్భంగా పలువురు నాయకులు అంబేద్కర్ విగ్రహానికి గజమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ భారత దేశంలో మనుధర్మ వ్యవస్థకు వ్యతిరేకంగా అంటరానితనం నిర్మూలన కోసం మహిళా విద్య కోసం ఓటు హక్కు కోసం పోరాటం చేసి భారత రాజ్యాంగంలో దళిత బహుజన అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు హక్కులు కల్పించి స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం మానవతా విలువల కోసం పోరాటం చేసిన గొప్ప మేధావి అని కొనియాడారు

విజన్ ఆంధ్ర

బుధవారం, 15.04. 2026

### ముంబాయి శాఖ ఆధ్వర్యంలో

# అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**విజన్ ఆంధ్ర,ముస్తాబాద్**



తెలుగు మాదిగ మహాసంఘం ముంబాయి శాఖ ఆధ్వర్యంలో భారతరత్న డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సైన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ఎం.ఆర్.పి.ఎస్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాగటి సత్యం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాగటి సత్యం మాట్లాడుతూ, “మన దేశ ప్రజలందరికీ, ముఖ్యంగా అణగారిన వర్గాలకు మరియు మహిళలకు సమాన హక్కులు, గౌరవం కల్పించిన మహానుభావుడు డా. బాబాసాహెబ్ అంబేద్కర్. ఏ మతం, ఏ దేవుడు ప్రజలకు ఎంత ఉపయోగం చేశాడో పక్కన పెడితే, సమాజంలో సమానత్వాన్ని స్థాపించిన అంబేద్కర్ గారే ఈ దేశానికి నిజమైన ఆరాధ్య దైవం” అని పేర్కొన్నారు.అలాగే ఎస్సీ రిజర్వేషన్లలో ాదీజణ వర్గీకరణ దేశవ్యాప్తంగా అమలు కావాల్సిన అవసరం ఉందని, ఇదే అంబేద్కర్ ఆశయం అని రాజ్యాంగంలో పొందుపరిచారని తెలిపారు. ఈ లక్ష్యం సాధన కోసం మందకృష్ణ గారు నిరంతరం పోరాడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి, రచయిత, బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు నాగెల్ల దేవానంద్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు.సైన్ కల్యాణ్ నివాస్‌లో జరిగిన ఈ వేడుకలో తెలుగు మాదిగ మహాసంఘం ప్రతినిధులు డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, మిఠాయిలు పంచుకుని పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ ఫౌండర్ ఒ ట్రస్టీ సభ్యులు నల్లా మల్లికార్జున్ రావు, ట్రస్టీ సభ్యులు కొమ్ము రంగరాజు, అధ్యక్షులు ఎరూల లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి గంటాని బాలకృష్ణ, కోశాధికారి గంగడోల్ల రాజారామ్, వైస్ ప్రెసిడెంట్లు నల్లూరి బాబు, ఏనుగంటి నరేంద్ర, సీనియర్ నాయకులు జోగు రాజలింగం, చెప్యాల బాబు, రాగుట్ల బాలయ్య, ఎర్రోల్ల శంకర్, శంకర్ సంటి, బాబు మేకల తదితరులు పాల్గొన్నారు.అలాగే ఈ నెల 19వ తేదీ ఆదివారం సైన్ ధారావిలోని మనోహర్ జోషి కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ సభకు మందకృష్ణ గారు ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు. మహారాష్ట్రలోని దళితులతో పాటు తెలుగు దళితులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమావేశంలో పిలుపునిచ్చారు

# భారత రాజ్యాంగం అందరికీ ఆదర్శం

### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**రామగుండం ప్రతినిధి ఏప్రిల్-14(విజన్ ఆంధ్ర)**

రామగుండం మునిసిపల్ కార్యాలయం సమీపంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వ్యవహరించగా, సంఘం నాయకులు కొంకటి లక్ష్మణ్, మైస రాజేష్ సభకు హాజరైన నాయకులకు స్వాగతం పలికారు.సభలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, మేయర్ మహంకాళి స్వామి, అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ పాల్గొన్నారు. వారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని, ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని చదివి దాని విలువలను అర్థం చేసుకోవాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎంతో కష్టపడి దేశానికి రాజ్యాంగాన్ని అందించారని, ఆయన ఆలోచన విధానం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని తెలిపారు. భారత ప్రజలందరూ సమానంగా అభివృద్ధి చెందాలని అంబేద్కర్ ఆకాంక్షించారని పేర్కొన్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ...రామగుండం నియోజకవర్గంలో అతిపెద్ద అంబేద్కర్ స్టడీ సర్కిల్ మరియు అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా కృషి చేస్తామని, నిరుపేద కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సి పి అంబర్ కిషోర్ ఝా , డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య ఆర్జి-1 జీఎం లలిత్ కుమార్ ఏసీపి మడత రమేష్, సీఐ ఇంద్రసేనారెడ్డి కార్పొరేటర్లు కలువల పద్మావతి, గడ్డం రమాదేవి శ్రీను, దూళికట్ట సతీష్, బాలసాని తిరుపతి గౌడ్,సాంబమూర్తి, కవిత రెడ్డి, కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మరియు వివిధ సంఘాల, రాజకీయ పార్టీల నాయకులు దళిత సంఘాల నాయకులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కాలువ లింగస్వామి, మారెల్లి రాజిరెడ్డి, గుండేటి రాజేష్, గొర్రె రమేష్, నేతరి రాయమళ్ళు , అధిక సంఖ్యలో నాయకులు ప్రజలు పాల్గొన్నారూ



## ఉపాధిహామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ

**రాయికల్, ఏప్రిల్ 15 (విజన్ ఆంధ్ర):**

వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఉపాధిహామీ కూలీలు అప్రమత్తంగా ఉండాలని చెర్లాకొండాపూర్ గ్రామ సర్పంచ్ దేవుని రవి సూచించారు. మంగళవారం గ్రామంలో ఉపాధిహామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి ఆశ కార్యకర్తతో కలిసి వెళ్లి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీలు వేకువ జామునే పనులకు వెళ్లాలని సూచించారు. ఎండ వేడిమి నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పనుల సమయంలో మధ్య మధ్యలో నీడలో విశ్రాంతి తీసుకుంటూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని సూచించారు.తల తిరగడం, వాంతులు, విరోచనాలు, అలసట వంటి లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఇందూరి రాకేష్, ఏఎన్ఎం లత, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం: ఎంఈవో శ్రీపతి రాఘవులు



**రాయికల్, ఏప్రిల్ 15(విజన్ ఆంధ్ర):**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం దేశంలోని ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు పేర్కొన్నారు. మంగళవారం రాయికల్‌లో పిఆర్టియు టీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ ఆలోచనలు సమానత్వ సమాజ నిర్మాణానికి మార్గదర్శకాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్, లక్కడి రాజరెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, ఉపాధ్యక్షులు బాపురావు, మండల అసోసియేట్ అధ్యక్షులు కడుకుంట్ల అభయ్ రాజ్, సిలివేరి రమేష్, ఊసకోల రాము, అలాగే ఉపాధ్యాయులు మాచర్ల మహేష్, వేల్పుల గంగారాజం, రాచర్ల చంద్రశేఖర్, ధ్యావనపెల్లి సురేందర్, సామల్ల గంగాధర్, ఉడుత రమేష్, చల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## లక్కారంలో చలివేంద్రం ప్రారంభం

**ముత్తారం,ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర)**

ముత్తారం మండలంలోని లక్కారంలో గ్రామ పంచాయతీ చౌరస్తా వద్ద మంగళవారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలంలో తీవ్ర ఎండలు దృష్ట్యా ప్రతి ఒక్కరూ సరైన జాగ్రత్తలు పాటించాలని చలివేంద్రాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ ప్రారంభంలో వార్డ సభ్యులు జంగపల్లి సిందూర, మదాసి స్రవంతి,బూడిద ప్రసాద్,అగ్గిమళ్ళ కొమురయ్య,రామగిరి రాజబాబు, కార్యదర్శి దిలీప్, తదితరులు పాల్గొన్నారు

విజన్ ఆంధ్ర

బుధవారం, 15.04. 2026

# రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు



**రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు.**

పెద్దపల్లి ప్రతినిధి ఏప్రిల్-14(విజన్ ఆంధ్ర)

పెద్దపల్లి పట్టణంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ చౌరస్తా వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ...భారత రాజ్యాంగ రూపకల్పనలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు. కులమతాలకు అతీతంగా ప్రపంచం కొనియాడే విధంగా రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయుడిగా అంబేద్కర్‌ను కొనియాడారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు.అంబేద్కర్ ఆలోచనలను ముందుకు తీసుకెళ్లే దిశగా పెద్దపల్లిలో అంబేద్కర్ స్టడీ సర్కిల్, కమ్యూనిటీ హాల్‌తో కూడిన నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి ప్రకటించారు. ఈ కేంద్రం నిర్మాణానికి అవసరమైన నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. దీనికి సంబంధించిన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించారు.పెద్దపల్లి నియోజకవర్గంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల రూపంలో రూ.25 నుంచి 30 కోట్ల వరకు ఆర్థిక సహాయం అందించినట్లు మంత్రి తెలిపారు. పేదల ఆత్మగౌరవం పెంపొందించే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. ఎస్సీ సబ్ ప్లాన్ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తున్నామని కూడా పేర్కొన్నారు.ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ... ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని అంబేద్కర్ రూపొందించారని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నిర్మాణానికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయాలని మంత్రి వద్ద కోరారు. అలాగే అంబేద్కర్ చౌరస్తాను ఐలాండ్ నమూనాలో అభివృద్ధి చేసేందుకు రూ.1 కోటి ఖర్చు చేస్తామని తెలిపారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ...ఎస్సీ సంక్షేమం కోసం ప్రభుత్వం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందని, సబ్సిడీ రుణాల ద్వారా ఆర్థికంగా బలపరుస్తోందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ప్రజలు ఆర్థికంగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి రాంరెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి అధికారి ఎం. రవీందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు..



కరీంనగర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 14

భారత రాజ్యాంగ నిర్మాత, సంఘ సంస్కర్త, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా.బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , బీసీ యువజన సంఘం అధ్యక్షులు మాదాసు సంజీవ్, జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్‌లితో కలిసి కోర్టు చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగమును తయారు చేయడంలో కీలక పాత్ర పోషించిన రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి సేవలను స్మరించుకుంటూ వారు చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని మరియు అంటరానితనంతో కులవివక్షకు గురై కూడా ఉన్నత విద్యను అభ్యసించి దేశం గర్వించే అత్యున్నత స్థాయికి ఎదిగిన అంబేద్కర్ ఆదర్శప్రాయులు. ప్రపంచంలో బలమైన ప్రజాస్వామ్య దేశంగా మన దేశం నిలుస్తోంది అంటే దానికి కారణం ఆయన మనకు ఇచ్చిన రాజ్యాంగం. సమాన అవకాశాలు, హక్కులు అందించి, ప్రతి పౌరుడికి రాజ్యాంగ రక్షణ కల్పించారు. అంబేద్కర్ ఆశయ సాధనే మన లక్ష్యం కావాలి. ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తూ, బాధ్యత కలిగిన పౌరుడిగా ఉండడమే ఆ మహనీయునికి మనం ఇచ్చే ఘన నివాళులు అని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కు నివాళులు



తిమ్మాపూర్ (విజన్ ఆంధ్ర) ఏప్రిల్ 14.

భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు తిమ్మాపూర్ బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షులు అధ్య క్షులు చింతం శ్రీనివాస్ మహాత్మ నగర్ లోని అంబేద్కర్ విగ్ర హానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సంద ర్భంగా చింతం శ్రీనివాస్ మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.అనంతరం మహాత్మా నగర్ గ్రామ పారిశు ద్ధ కార్మికులకు, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర గా,బిజెపి నాయకులు, కార్యకర్తలు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, కానుగంటి మధుకర్ రెడ్డి,వేల్పుల ఓదెలు, రామిడి మహేందర్ రెడ్డి, పిట్టల మహేష్, మహాత్మా నగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ ను సన్మానించిన రామకృష్ణ కాలనీ బిజెపి నేతలు.తిమ్మాపూర్ మండల బీజేపీ నూతన అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన చింతం శ్రీనివాస్ ను రామకృష్ణ కాలనీ గ్రామ బిజెపి నేతలు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు, న్యాయ వాది సుగుర్తి జగదీశ్వర చారి, బూత్ అధ్యక్షులు కోతి రాజు, రేగూరి సుగుణాకర్, సిద్ధ చిరంజీవి తో పాటుగా సీనియర్ బీజేపీ నాయకులు గుజ్జుల రాజిరెడ్డి,దుర్గంటి శేఖర్ రెడ్డి, ఎడ్ల భూంరెడ్డి,వేల్పుల ఓదయ్య,సోన్నాకుల తాపాల్. శ్రీనివాస్, రాజు, తాళ్లపెల్లి మల్లయ్య,శాబోలు గణేష్, అలువాల లింగమూర్తి,భూతం దేవ్, బాలాజీ, తుర్పాటి శ్రీనివాస్, పోలవేణి ఓదెలు,బోళ్ల శంకర్, గంగు రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర బీసీ నాయకులు



జగిత్యాల ఆర్ సి ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర )

ప్రపంచ మేధావి,రాజ్యాంగ నిర్మాత,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జగిత్యాల పట్టణంలోని తహసిల్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ ముసిపట్ల లక్ష్మినారాయణ, తెలంగాణ వంజరి సంఘం జాయింట్ సెక్రటరీ ఆరె శంకర్, కోరుకంటి రాము గార్లు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పెద్ద సంఖ్యలో అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడి కి ఇవే నా నివాళులు అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా, సంఘ సంస్కర్తగా , మహిళల హక్కుల కోసం ఎంతో కృషి చేశారు. అంటరానితనంలి లినిర్మూలన, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం, సమానత్వం, రాజ్యాంగ రచనలో ఆయన పాత్ర, మరియు విద్యా, కార్మిక హక్కుల కోసం చేసిన చట్టాలు ఆ మహాత్ముని ఈ భారత దేశం ఎప్పటికీ మరువలేదు జై భీమ్ జై జై భీంలి నినాదాలు పలుకుతూ నివాళులు అర్పించారు. యిట్టి కార్యక్రమం లో రాష్ట్ర బీసీ సంఘం నాయకులు ముసిపట్ల లక్ష్మి నారాయణ, ఆరె శంకర్, కౌన్సిలర్ కోరుకశీటి రాము , గంధం సుధాకర్, పాపన్న శ్రీనివాస్, పిండేరు శ్రావణ్, వెన్న మహేష్, బందెల మల్లయ్య, హృషికేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా అంబేద్కర్ జయంతి

ముత్తారం,ఏప్రిల్ 14(విజన్ ఆంధ్ర)



ముత్తారం మండలంలోని అన్ని గ్రామాలలో,ప్రభుత్వ కార్యాలయాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా డా.బి. ఆర్.అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం పలు చోట్లల్లో సభలు,ర్యాలీలు నిర్వహించి ఆయన సేవలను స్మరించారు. సమా నత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమాలలో ఎస్ఐ ఎన్.రవి కుమార్,అధికారులు,ప్రజా ప్రతినిధులు,నాయకులు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాఘవపేట మల్లన్న జాతర మహోత్సవం

**-పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 14 :



మండలంలోని రాఘవపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ మెడలమ్మ కేతమ్మ సమేత శ్రీ మల్లన్న స్వామి వారి నాగవెల్లి జాతర మహోత్సవాలు మంగళ వారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయు రారో గ్యాలతో జీవించాలని, పంటలు మంచిగా పండాలని స్వామి వారిని కోరుకున్నారు. గ్రామంలో నూతనంగా చేపట్టిన ప్లాస్టిక్ ప్లేట్లు వద్దు స్టీల్ ప్లేట్లు ముద్దు అనే బృహత్తర కార్యక్రమాన్ని ఎమ్మెల్య ప్రారంభించి ఈ కార్యక్రమం చేపట్టిన గ్రామ ప్రజలు,యువకులను అభి నందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోట శ్రీనివాస్ ,ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య,యాదవ సంగం అధ్యక్షులు భైరి రాకేష్ యాదవ్,ఉప అధ్యక్షులు తాలూక మల్లయ్య,కార్యదర్శి భైరి రవికుమార్ యాదవ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజు కుమార్, నాయకులు బోయిని సిద్దయ్య,చిలివేరి రాజేందర్,విజయ్,పి ఎల్ రెడ్డి,గణేష్ యాదవ్,రాజ్ కుమార్ యాదవ్,భాస్కర్,పెద్దులు, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**-ఆయా గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు**

విజన్ ఆంధ్ర, మల్లాపూర్ 14 :

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి 135వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ అబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఆయా గ్రామా లలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు,అంబేద్కర్ సంఘ మండల అధ్యక్షుడు పెద్దిరెడ్డి లక్ష్మణ్, మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, రాఘవపేట సర్పంచ్, తోట శ్రీనివాస్, ముత్యంపేట సర్పంచ్ తేలు నరేష్, వాల్గొండ సర్పంచ్ తోపారపు వసంత తదితరులు పాల్గొన్నారు



# సంకెపల్లిలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**వేములవాడ ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర )**

వేములవాడ అర్బన్ మండలం సంకెపల్లి గ్రామంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్ రెడ్డివేణి పరశురాము ఆధ్వర్యంలో గ్రామస్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డివేణి పరశురాము మాట్లాడుతూ, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి దిక్సూచి వంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని, సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఉప సర్పంచ్ పండుగ శంకరయ్య, వార్డు సభ్యులు నాంపల్లి నాగరాజు, పండుగ పర్శరాములు, మారవేణి కృష్ణవేణి, జెట్టి రాధా, చింతపల్లి మోహన్ రావు, ఎండి అజీజ్, నాగుల మమత, రెడ్డివేణి రాజు, జింక రామలక్ష్మి మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# జాబితాపూర్ లో మిన్నంటిన 'జై భీమ్' నినాదాలు

**ఘనంగా 135వ అంబేద్కర్ జయంతి వేడుకలు**



జగిత్యాల ఆర్ సి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండలంలోని జాబితాపూర్ గ్రామంలో మంగళవారం అత్యంత వైభవంగా జరిగాయి. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని దళిత వాడలు నీలిమయమయ్యాయి.?ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా సర్పంచ్ పోన్ శెట్టి మహేష్ హాజరై, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆయన అందించిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలని కోరారు. అనంతరం అంబేద్కర్ అభిమానుల మధ్య కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.

**నీలి డ్రెస్సులతో సందడి.. హోరెత్తిన నినాదాలు**

అంబేద్కర్ అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో నీలి రంగు దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు.గ్రామంలో ఏర్పాటు చేసిన ర్యాలీలో యువత "జై భీమ్.. జోహార్ అంబేద్కర్" అంటూ చేసిన నినాదాలతో గ్రామం మార్మోగిపోయింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ధర్మారం సర్పంచ్ పరమల సుమలత మల్లేష్ మాజీ సర్పంచులు నీలం లక్ష్మీ నరసయ్య, అంకం మమత సతీష్ ఉప సర్పంచు మారిశెట్టి లక్ష్మణ్, ధర్మారం ఉప సర్పంచ్ దీకొండ ప్రేమనాథ్ కార్యదర్శిలు తిరుపతి, రంజిత్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలోఅంబేద్కర్ సంఘ ప్రధాన కార్యదర్శి ఈదుల గంగారం, ఉపాధ్యక్షులు నక్క వినోద్, సహాయ కార్యదర్శి నీలం చంద్రశేఖర్, కోశాధికారి దొనకొండ అశోక్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొమ్మన వంశీ, రైటర్ మురళి, అంబేద్కర్ సంఘ నాయకులు నాలువల రాజయ్య, ఈదుల రాములు, నీలం రవి, నక్క లక్ష్మణ్, కొత్తూరి తిరుపతి, వార్డు సభ్యులు బత్తిని ప్రశాంత్, కందుల లాస్య శేఖర్ గౌడ్,గర్వందుల కళ్యాణి జలంధర్ గౌడ్,ముత్తునూరి రాయమల్లు, సట్ట నరసయ్య, మారిశెట్టి రాజేంద్రప్రసాద్, జోగం రవీందర్, మోటూరి సతీష్, శెట్టి రవి, ధర్మారం వార్డ్ నెంబర్ కోరేపు రాజ్ కుమార్, అంబేద్కర్ యూత్ సభ్యులు నక్క అజయ్, నలవాల కళ్యాణ్, ప్రవీణ్, జలంధర్, నీలం అజయ్, నీలం వినోద్, బంటు శ్రీధర్, అభి, నక్క విజయ్, నక్క నాగరాజ్,తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం

**లబ్ధిదారులకు పత్రాల పంపిణీ**



**ఇబ్రహీంపట్నం,ఏప్రిల్ 14 ( విజన్ ఆంధ్ర )**

ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండా గ్రామంలో భూక్య లావణ్య శేఖర్ దంపతుల ఇందిరమ్మ ఇల్లును కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన ఐదు ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు, వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, సర్పంచ్‌ల ఫోరమ్ మండల అధ్యక్షుడు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దూదిగం గంగాధర్, సర్పంచ్‌లు శ్రవణ్, బండి రాజేష్, తిమ్మాపూర్ తండా కాంగ్రెస్ నాయకులు మహిపాల్ నాయక్, ఉప సర్పంచ్ సుధాకర్ నాయక్, వెలముల శ్రీనివాసరావు, తిమ్మని రాములు, ఎలిసే రాజు, పిట్టల వంశీ, వెంకట్ రెడ్డి, కనుక జగన్, వల్గొట్ నరేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన అంబేద్కర్ జయంతి



**మల్యాల, ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర):**

మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరియు యువత పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని నేతలు కొనియాడారు. విద్యతోనే సాధికారత సాధ్యమని ఆయన చాటిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. జై భీమ్ నినాదాలతో యువత నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నీలి జెండాలతో మల్యాల వీధులన్నీ ఉత్తేజభరితంగా మారాయి. ఈ కార్యక్రమంలో సర్పంచులు వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)



రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అనుసరిస్తున్న తీరుపై బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజా స్వామ్యబద్ధంగా ఎన్నికైన ఒక ప్రజా ప్రతినిధి, మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలోనే "ప్రశ్నిస్తే నరుకుతాం" అని గూండా తరహాలో వ్యాఖ్యానించడం నియంతృత్వ ధోరణికి పరాకాష్ట అని ఆయన ధ్వజమెత్తారు. రామగుండం నియోజకవర్గంలో అర్ధరాత్రి కూల్చివేతలతో వ్యాపారులను, సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం ప్రజా పాలన కాదని, ఇది ముమ్మాటికీ ప్రజా కంటక పాలన అని హరీష్ రెడ్డి విమర్శించారు. గత చరిత్రను విస్మరించి పదవీ అహంకారంతో వ్యవహరిస్తే, ఉద్యమాల గడ్డ అయిన గోదావరిఖని ప్రజలు రాబోయే రోజుల్లో గుణపాఠం చెప్పడం ఖాయమని హెచ్చరించారు. అక్రమ ఫోన్ కాల్స్, బెదిరింపులతో ప్రజల గొంతు నొక్కలేరని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న ఎమ్మెల్యేపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు పోలీసులను కోరారు.



# అంబేద్కర్ విద్యా ఆదర్శాలు ఎప్పటికీ మర్చిపోలేనివి

**-పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ**

**జగిత్యాల, ఆర్ సి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర )**

జగిత్యాల పట్టణములో పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక తహసిల్ చౌరస్తాలో రాజ్యాంగ నిర్మాత, రాజ్యాంగ సభ ముసాయిదా కమిటీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పి అర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే మూల సూత్రాలను దేశానికి అందించారు. ఆయన రచించిన రాజ్యాంగం ఇప్పటికీ ప్రపంచంలో అతి ప్రగతిశీలమైనది గా ప్రశంసలు అందుకున్నది. రాజ్యాంగానికి ఎన్ని సవరణలు జరిగినా మూల సూత్రాలను మార్చబడలేదు అని వారన్నారు. అంబేద్కర్ ఉన్నత విద్యావంతుడిగా ఆయన సాధించిన విజయాలు కొలంబో యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ లో డాక్టరేట్లు సంపాదించి ఆయన భారతీయుల్లో అత్యధిక విద్యావంతుడుగా పేరుగాంచి విద్యార్థులు ఆయన జీవిత చరిత్ర చదివి ప్రేరణ పొందుతున్నారని ఆయన విద్యా ఆదర్శాలు ఎప్పటికీ దేశవ్యాప్తంగా అమలు అవుతాయని వారన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయ మాస పత్రిక సంపాదకవర్గ సభ్యులు ఏవిఎన్ రాజు, నాయకులుమహేష్ రాజేందర్ రెడ్డి గోవర్ధన్ ప్రసాద్ సురేందర్ మల్లారెడ్డి విజయ్ కుమార్ విజయ్ రావు శ్రీధర్ దేవేందర్ హరీష్ గంగరాజు గంగాధర్ రాజనర్సయ్య నళిన్ ఆత్మ చరన్ రావు రమేష్ అశోకరావు నరేందర్ చంద్రశేఖర్ సుఖేష్ అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు

# ఒకే సంస్థ ఒకేరుల్ అమలు చేయాలి

**అంబేద్కర్ చిత్రపటానికి వినతిపత్రం**



**మెట్ పల్లి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర):**

ఒకే సంస్థ ఒకే రూల్ అమలు చేయాలని కోరుతూ

టివిఎఈ జెఎసి లో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి డివిజన్ లో అర్టిజన్, అన్మాన్ కార్మికులు చేస్తున్న నిరవదిక సమ్మె మంగళవారం ఏడవ రోజు సమ్మె కొనసాగింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా సమ్మె శిబిరంలో అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేసి 135 వ జయంతి వేడుకలు నిర్వహించారు. అనంతరం కార్మికుల పట్ల ప్రభుత్వం, విద్యుత్ శాఖ ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం రానందున. పటణం లో ప్రదాన రహదారి పైన శాంతియుత ర్యాలీ చేశారు. స్టాండింగ్ ఆర్డర్ రూల్స్ రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాల్లు అర్పించి, చిత్రపటానికి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగంలో ఉండే విధంగా మాకు ఒకే సంస్థ ఒకేరుల్ ఉండాలని ప్రస్తుతం ఉన్న రాజ్యాంగబద్ధంగా మాకు ఎపి ఎస్ ఈ బి రూల్స్ అమలు కావాలని ప్రభుత్వాన్ని, యజమానియాన్ని కోరారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు సమ్మెను విరమిచమని కార్మికులు పెర్కోన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కో చైర్మన్ కాశెట్టి రాంబాబు, డివిజన్ కో కన్వీనర్ పాలడగు రాజేంధర్, కార్మికులు పరమేశ్వర్, విజయ్,సాగర్ ,శ్రీకాంత్, రమేష్, లోకేష్, రంజిత్, శరణ్య, ధరణి, హాశూ, పరమేశ్వర్, నాగా ర్జున కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## రాజ్యాంగ నిర్మాత ఆశయ సాధనే లక్ష్యం

**ఆర్జీ1లో అంబరాన్నంటిన అంబేద్కర్ జయంతి**

**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)**

రామగుండం ఏరియా-1 పరిధిలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జి.ఎం. డి. లలిత్ కుమార్ గోదావరిఖని ప్రధాన చౌరస్తా నుండి జి.ఎం. కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం బాబాసాహేబ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుతూ, వివక్షను ఎదిరించి ఉన్నత విద్యను అభ్యసించి, ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయమైన భారత రాజ్యాంగాన్ని రచించిన మహనీయుడు అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధనలో అందరూ సమైక్యంగా ఉండి సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించి బహుమతులు పంపిణి చేయగా, సింగరేణి సాంస్కృతిక కళాకారులు ప్రదర్శించిన నృత్యాలు, గీతాలు ఆహూతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఏరియాలోని అన్ని గనులు, విభాగాల్లో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు. చివరగా కేక్ కట్ చేసి అందరికీ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ రాజ్యాంగ నిర్మాత సేవలను స్మరించుకున్నారు.

## రాజనగర్ తాండలో కార్యకర్తల సమావేశం



రాయికల్, ఏప్రిల్ 13(విజన్ ఆంధ్ర):

రాజనగర్ తాండలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గిరిజనులకు రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. తాండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం ద్వారా గిరిజనులకు హక్కులు కల్పించారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం గురుకులాలు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలల విషయంలో అమలు లోపిస్తున్నదని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెరిగి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, రైతుబంధు, రైతు భరోసా పథకాలు సక్రమంగా అమలు కావడం లేదని ఆరోపించారు. రైతు బాగుంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు

# యువత కోసం విద్యా కానుక

**మొదటిపేజీ తరువాయి**

**రామగుండం ప్రతినిధి:**
**ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)**



రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. గోదావరిఖని మున్సిపల్ కార్యాలయ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, అంబేద్కర్ దేశాన్ని సమానత్వం, న్యాయం మార్గంలో నడిపించిన మహానుభావుడని కొనియాడారు. ఎమ్మెల్యే విన్నపం మేరకు యువతకు పోటీ పరీక్షల కోసం ఉపయోగపడేలా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్‌ను త్వరలో నిర్మిస్తామని, అలాగే అంబేద్కర్ పార్కును అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ వాడల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన వారికి ప్రభుత్వం నుండి వడ్డీ రహిత సహాయం అందిస్తున్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గృహాలు నిర్మిస్తున్నామని ఆయన వివరించారు. త్వరలోనే అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణాన్ని కూడా చేపడతామని మంత్రి వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ప్రతి పేదవాడు అభివృద్ధి చెందాలని, విద్యావంతుడవ్వాలని అంబేద్కర్ ఆకాంక్షించారని, మహిళా సాధికారతకు ఆయన పెద్దపీట వేశారని పేర్కొన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేలా రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ చూపిన మార్గంలో పౌరులందరూ నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్, ఆర్జీ-1 జీఎం లలిత్ కుమార్, నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, పలువురు కార్పొరేటర్లు, నాయకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రఘు**



**మెట్ పల్లి ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర):**

మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కార్యాలయంలో ఏప్రిల్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.డాక్టర్ రఘు మాట్లాడుతూ అంబేద్కర్ గారు దేశానికి సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి గొప్ప విలువలను అందించిన మహానుభావుడని అన్నారు. ఆయన రూపొందించిన భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి హక్కులను కల్పించిందని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ గారు చేసిన సేవలు అమూల్యమని చెప్పారు.విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని అంబేద్కర్ గారి సందేశం నేటికీ ప్రాసంగికమని తెలిపారు. యువత అంబేద్కర్ ఆలోచనలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. సమాజంలో అసమానతలను తొలగించి సమగ్ర అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, నల్ల వెంకటేష్, రాజన్న, కోరుట్ల రాజ్, జోగినిపల్లి రవితేజ, వాజిద్ బేగ్, జాపిరి పవన్ కళ్యాణ్, మోతే శ్రీకాంత్, ఎక్కల్ ధనుష్, వచ్చేవాళ్ళ శ్రీకర్, జాపిరి వంశీ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధికి వారధిగా..
## ప్రజా సేవలో ముందుంటాం

**ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)**

రామగుండంలో అభివృద్ధి విప్లవానికి నాంది పలుకుతూ, పేదరికం లేని సమాజమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మంగళవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసి ఆడబిడ్డల కళ్ళలో వెలుగులు నింపారు. ప్రజా ప్రభుత్వ సారథి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా, ప్రతి గల్లీలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు నియోజకవర్గం పరిధిలోని అంతర్గాం, పాలకుర్తి మండలాల్లో తలా రెండు కోట్లతో అత్యాధునిక మహిళా భవనాల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశామని, అలాగే 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ స్థాపన ద్వారా నియోజకవర్గ ముఖచిత్రాన్ని మార్చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకటించారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టే క్రమంలో సింగరేణి నిధులతో క్వార్టర్ల రూపురేఖలు మారుస్తున్నామని, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో సాగుతున్న ఈ అభివృద్ధి యజ్ఞంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిస్తూ, అండగా నిలిచే ప్రతి ఒక్కరికీ తానే వారధిగా ఉంటానని భరోసానిచ్చారు

# మినరల్ వాటర్ మాయాజాలం

**క్యాన్ నిండా నీరు.. ఒళ్లంతా రోగం**
**మోకాళ్ల నొప్పుల 'ముప్పు'.. ఆసుపత్రుల బాటలో జనం**
**శుద్ధి పేరిట అమ్ముతున్నది నీళ్లా? లేక రోగాలా?**
**నాణ్యతకు తిలోదకాలు.. లాభాలకే ప్రాధాన్యాలు**
**లైసెన్స్ లేని లూటీ...అపరిశుభ్రత మరిచిన పాట**





**రామగుండం ప్రతినిధి: ఏప్రిల్ 14 (విజన్ ఆంధ్ర)**

ప్రస్తుతం ప్రతి గల్లీలోనూ పుట్టగొడుగుల్లా వెలుస్తున్న 'మినరల్ వాటర్' ప్లాంట్ల వెనుక దాగున్న చేదు నిజాన్ని, సామాన్యుడి ఆరోగ్యంతో జరుగుతున్న చెలగాటాన్ని ప్రతిబింబించే వార్తా కథనం.

**శుద్ధి నీరు పేరిట ప్రాణాలతో చెలగాటం**

నీరు.. ప్రాణాధారం. కానీ నేడు అదే నీరు మధ్యతరగతి మనిషి పాలిట శాపంగా మారుతోంది. చల్లటి క్యాన్ కనిపిస్తే చాలు, అది ఆరోగ్యానికి మేలు చేస్తుందని నమ్ముతున్న జనం నట్టేట మునుగుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా వెలుస్తున్న వాటర్ ప్లాంట్లు ప్రజల ప్రాణాలతో 'నీళ్ల వ్యాపారం' చేస్తున్నాయి.

**మినరల్స్ లేవు.. విటమిన్లు అసలే లేవు**

'మినరల్ వాటర్' అని గొప్పగా చెప్పుకునే ఈ ప్లాంట్లలో అసలు మినరల్స్ (ఖనిజాలు) ఎక్కడున్నాయని ప్రశ్నిస్తే సమాధానం ఇచ్చే నాథుడే లేడు. నీటిని శుద్ధి చేసే క్రమంలో శరీరానికి అవసరమైన క్యాల్షియం, మెగ్నీషియం వంటి మూలకాలను కూడా తొలగించి, కేవలం 'డెడ్ వాటర్'ను క్యాన్లలో నింపుతున్నారు.

నీటిలో ఉండాల్సిన పీహెచ్ స్థాయి (పొటెన్షియల్ ఆఫ్ హైడ్రోజన్) ఎంత? అందులో మోతాదుకు మించి ఫ్లోరైడ్ ఉందా? లేదా? అనే పట్టింపు సదరు యజమానులకు అస్సలు లేదు. కేవలం నీరు తెల్లగా కనిపిస్తే చాలు, అది 'మినరల్ వాటర్' అని ముద్ర వేసి విక్రయిస్తున్నారు.

**మోకాళ్ల నొప్పుల 'ముప్పు'.. ఆసుపత్రుల బాటలో జనం**

ఈ శుద్ధి చేసిన నీటిని తాగడం వల్ల శరీరానికి అందాల్సిన ఖనిజ లవణాలు అందక, చిన్న వయసులోనే ప్రజలు కీళ్ల నొప్పులు, మోకాళ్ల నొప్పుల బారిన పడుతున్నారు. ఎముకలు బలహీనపడి, నడవలేని స్థితిలో ఆసుపత్రుల బాట పడుతున్నారు. శుభ్రంగా ఉంటుందని ప్లాంటు నీళ్లు తాగాం.. ఇప్పుడు అడుగు తీసి అడుగు వేయలేకపోతున్నాం" అంటూ రోగులు కన్నీరు మున్నీరవుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం.. కాసుల వేటలో వ్యాపారులు**

సంబంధిత శాఖ అధికారులు ఏనాడూ ఈ ప్లాంట్ల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. నాణ్యత తనిఖీలు శూన్యం. అసలు ఆ నీటిలో బ్యాక్టీరియా ఉందా? ఫిల్టర్లు ఎప్పుడు మార్చారు? అనే విషయాలను పర్యవేక్షించే నాథుడే కరువయ్యారు. అపరిశుభ్ర వాతావరణం. తుప్పు పట్టిన పైపులు, అపరిశుభ్రమైన క్యాన్ల మధ్యే నీటిని నింపుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం వెనుక గల 'అంతర్యం' ఏమిటో సామాన్యుడికి అర్థం కావడం లేదు.

**నిమ్మకు నీరెత్తినట్లు యంత్రాంగం**

ఒకపక్క సామాన్యుడు తన సంపాదనలో సగభాగం ఆసుపత్రుల పాలు చేస్తుంటే, ప్రభుత్వం, యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ప్రాణాలు పోయాక స్పందించడం కంటే, ఇప్పుడైనా కళ్లు తెరిచి ఈ అక్రమ వాటర్ ప్లాంట్లపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు.

**చర్యలు ఎంతో అవసరం**

డబ్బులిచ్చి రోగాలను కొనుక్కోవాల్సిన దుస్థితి నుంచి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత పాలకుల మీద ఉంది. నాణ్యతా ప్రమాణాలు పాటించని ప్లాంట్లను సీజ్ చేయడంతో పాటు, ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలి. లేదంటే రేపటి తరం 'కీళ్ల నొప్పుల'తో కునారిల్లిపోయే ప్రమాదం పొంచి ఉంది. అలాగే అసిడిటీ, జీర్ణకోశ వ్యాధులు చుట్టుముట్టడమే కాకుండా, అపరిశుభ్ర ఫిల్టర్ల వల్ల టైఫాయిడ్, కలరా వంటి ప్రమాదకరమైన నీటి ద్వారా ప్రబలే వ్యాధులు ప్రజలను ఆసుపత్రుల పాలు చేస్తున్నాయి. ఇది నూటికి నూరు శాతం వాస్తవ పరిణామాలు. అంతిమంగా, శుద్ధి చేసిన నీరని నమ్మి తాగే సామాన్యుడు చికిత్స కోసం తన జీవితకాల సంపాదనను ఆసుపత్రులకే ధారపోయాల్సి రావడం అత్యంత విషాదకరం.

ఇకనైనా మేల్కొనండి..!!

## రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం ప్రమాదకరం

**- వాహనదారుల ప్రాణాలకు ముప్పు**
**-సూచనలు లెక్కచేయకపోతే చర్యలు**
**- రైతులకు కౌన్సిలింగ్**
**- జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ**

**వీణవంక: ఏప్రిల్, 14 విజన్ ఆంధ్ర**

వీణవంక మండలంలోని వాల్బపూర్, నర్సింగాపూర్ గ్రామాల్లో రహదారులపై ధాన్యం ఆరబెట్టడం ప్రమాదాలకు దారి తీస్తోందని పోలీసులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా వేగంగా వచ్చే వాహనాలు ధాన్యం మీద జారిపడి ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. మొదటి విడతగా రైతులకు అవగాహన కల్పించి సూచనలు ఇచ్చామని, ఇకపై రోడ్లపై ధాన్యం ఆరబెట్టవద్దని స్పష్టం చేశారు. ప్రత్యామ్నాయ ప్రదేశాల్లో ధాన్యం ఆరబెట్టాలని సూచించారు. సూచనలు పట్టించుకోకుండా రహదారులపైనే ధాన్యం ఆరబెడితే నోటీసులు జారీ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో ఇలాంటి కారణాల వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. ఒక



రైతు నిర్లక్ష్యం వల్ల ఒక కుటుంబం రోడ్డున పడే పరిస్థితి రాకూడదని, ప్రజల ప్రాణ భద్రత కోసం రైతులు సహకరించాలని, ప్రమాదాల నివారణలో భాగస్వాములు కావాలని కోరారు

విజన్ ఆంధ్ర

బుధవారం, 15.04. 2026

### అంబేద్కర్ ఆశయాలు

# స్ఫూర్తిదాయకం

### -'విద్యతోనే సామాజిక మార్పు

### - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

### అంబేద్కర్ ఆశయాలు




**కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో)**

ఏప్రిల్ 14..మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సహా కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సుడా చైర్మన్ కోమటీ రెడ్డి నరేందర్ రెడ్డి, ఉన్నత అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని.. ఖండాలు సముద్రాలు దాటి ఉన్నత విద్య అభ్యసించారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మేధావిగా పేరుగాంచారన్నారు. సుమారు 30 డిగ్రీలు పూర్తి చేసిన అంబేద్కర్.. నా సేవలు నా దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారతదేశానికి వచ్చి సేవలందించారన్నారు. విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి.. అన్ని వర్గాలకు మేలు చేసేలా భారతదేశ రాజ్యాంగం రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని వివరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. పిల్లలను కూడా అంబేద్కర్ మాదిరి ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.అంబేద్కర్ ఆశయాలతో ముందుకెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేస్తూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వానికి సాధ్యం కానీ ఎస్సీ వర్గీకరణ చేసిందన్నారు. కేబినెట్లో నలుగురు దళిత మంత్రులు ఉన్నారని.. స్పీకర్, డిప్యూటీ సీఎం గా దళితులే ఉన్నారని.. కరీంనగర్ జిల్లాలో ముగ్గురం దళిత ఎమ్మెల్యేల ఉన్నామని.. మమ్మల్ని సంప్రదిస్తే అండగా ఉంటామని పేర్కొన్నారు.కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాలకు అనుగుణంగా మనం పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వ్యక్తిగత ఎదుగుదల కంటే సామాజిక ప్రయోజనాలే గొప్ప అని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు.మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలకు అంబేద్కర్ కృషే కారణమన్నారు.ప్రజలు , సంఘాల నాయకులు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని.. క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.అంబేద్కర్ జీవిత చరిత్ర చదవాలని యువతకు సూచించారు.సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన మాటలు వసబఖ్షవ – శీతీస్త్రుఅఱఓవ నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే మనం ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. తాను ప్రభుత్వ విద్యాసంస్థల్లో, స్కాలర్షిప్ తో చదివి ఈ స్థాయికి చేరినట్లు సీపీ గుర్తు చేసుకున్నారు.జ్ఞానం , చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని బలంగా నమ్మిన అంబేద్కర్ ఆ రోజుల్లోనే లండన్ వెళ్లి ఉన్నత చదువులు చదివారని వివరించారు. ఆయన చదివిన చదువుకు ఎంతో సంపాదించే వారని.. కానీ దేశం కోసం తన జీవితం త్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సుమారు 50 వేల పుస్తకాలు ఉన్న అతని ఇంటిని దేశంలోనే పెద్ద ప్రైవేట్ లైబ్రరీగా చెప్పుకుంటారని అన్నారు. కేంద్ర న్యాయ, కార్మిక మంత్రిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో మనం ఎడ్యుకేషన్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. బలహీన వర్గాల అభివృద్ధికి, సామాజిక సమస్యల పరిష్కారానికి చదువే మూలమని అన్నారు.అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని సూచించారు.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అంబేద్కర్ అందరివాడని.. ఆయన ఆలోచనలను మనం ఆచరించి చూపాలని పిలుపునిచ్చారు. ఆనవాయితీ ప్రకారం భీమ్ యాత్రను ప్రారంభించారు. ఎమ్మెల్యేను సత్కరించారు.ఈ కార్యక్రమంలో , మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, తీసీ మహేశ్వర్ మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




### అత్యాధునిక శస్త్ర చికిత్సతో

# యువతి ప్రాణాలు కాపాడిన

### యశోద హాస్పిటల్స్ వైద్యులు

**కరీంనగర్,(విజన్ ఆంధ్ర)ఏప్రిల్ 14**

.అత్యాధునిక శస్త్ర చికిత్సతో మంచిర్యాలకు చెందిన 29ఏళ్ల యువతి ప్రాణాలను కాపాడి ఆదర్శంగా నిలిచారు వైద్యులు. సోమా జిగూడలోని యశోద హాస్పిటల్లో వైద్యుల బృందం అత్యాధునిక జీవనాధార చికిత్స అయిన ఎనో-ఆర్టీరియల్ ఎక్సా క్రార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిడినేషన్ విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కరీంనగర్ లోని యశోద ఆస్పత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో క్రిటికల్ కేర్ వైద్యుడు డా. ఎం. కార్తిక్ మాట్లా డుతూ రోగిని రాత్రి సమయంలో అత్యంత విషమ పరి స్థితిలో ఆసుపత్రికి తీసుకువచ్చామని ఆమెకు సెప్టిక్ షాక్ కారణంగా గుండె పనితీరు తీవ్రంగా దెబ్బతిని,రక్తపోటు ప్రమాదకరంగా తగ్గిపోయిందన్నారు. రక్తపోటును తగ్గించేందుకు అధిక మోతాదులో మందులు అవ సర మయ్యాయని, పరిస్థితి తీవ్రతను గుర్తించిన క్రిటికల్ కేర్ బృందం, కార్డియోథొరాసిక్,పల్మనాలజీ విభాగాల వైద్యులతో కలిసి డా. ఎం.వి.రావు మార్గదర్శకత్వంలో వెంటనే ఈసిఎంఓ చికిత్స చేసి ప్రాణపాయం నుంచి ఆమెను రక్షించారు.గుండె, ఊపిరితిత్తుల పనిని తాత్కా లికంగా భర్తీ చేసే జీవనాధార యంత్రం ఇది శరీరం నుండి రక్తాన్ని తీసి, ఆక్సిజన్ను జొ డించి, కార్బన్ డయాక్సైడ్ను తొలగించి, మళ్లీ శరీరంలోకి పంపు తుందన్నారు. దీనివల్ల గుండె, ఊపిరితిత్తులు విశ్రాంతి తీసుకుని కోలుకునే అవకాశం లభిస్తుం దని, అదే సమయంలో యాంటీబయోటిక్స్ వంటి చికిత్సలు అసలు ఇన్ఫెక్షన్ను తగ్గిస్తాయన్నారు.ఈసిఎంఓ వంటి అత్యా ధునిక చికిత్సలు కొన్ని ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్న రోగులను సౌకర్యం ఉన్న ఆసుపత్రులకు సమయానికి తరలించడం ఎంత ముఖ్యమన్నారు.ఈ సమావేశంలో సీనియర్ మేనేజర్ సుధీర్ రెడ్డి, హరీష్ రెడ్డి, మౌనిక పాల్గొన్నారు